रजिस्ट्री सं डी--२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| सं १ | नई दिल्ली | सोमवार | ११ मे २००९/१६ वैशखा | संण्ड १६ |
|---|---|---|---|---|
| No. 1 | New Delhi | Monday | 11 May, 2009/16 Vaishakha | Vol. 16 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 11 మే, 2009/16 వైశాఖ | సంపుటము 16 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 23rd March, 2009/13 Phalguna, 1931 Virodhi.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Right to Information Act, 2005 (22 of 2005) and (2) The Commercial Documents Evidence Act, 1939 (30 of 1939) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

(శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) సమాచార హక్కు చట్టము, 2005 (2005లోని 22వ చట్టము); మరియు (2) వాణిజ్య దస్తావేజుల సాక్ష్య చట్టము, 1939 (1939లోని 30వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# సమాచార హక్కు చట్టము, 2005

## (2005 లోని 22వ చట్టము)

[2005, జూన్ 15]

*సార్వజనిక ప్రాధికారముల నియంత్రణలోఉండే సమాచారమును పౌరులకు పొందే అవకాశమును, వారికి సమాచార హక్కును కల్పించుటకై వ్యవహారిక పాలనా పద్ధతిని రూపొందించుటకును, ప్రతి సార్వజనిక ప్రాధికారము యొక్క పనితీరులో పారదర్శకతను మరియు జవాబుదారీతనమును పెంపొందించుటకుగాను కేంద్ర సమాచార కమీషను* మరియు దానికి సంబంధించిన లేక వాటికి ఆనుషంగికమైన విషయముల కొరకు నిబంధించుటకైన చట్టము.*

భారత సంవిధానము ప్రజాస్వామిక గణరాజ్యమును స్థాపించినందునను;

ప్రజాస్వామ్య మనుగడకు పౌరులకు వాస్తవాలు తెలియడం, సమాచార పారదర్శకత ప్రధానమైనందునను మరియు అవినీతిని కట్టడి చేయుటకై ప్రభుత్వములను మరియు వాటి అనుబంధ విభాగములను పాలితులకు జవాబుదారీ చేయవలసి ఉన్నందుననూ;

ప్రభుత్వముల సమర్థ నిర్వహణ, పరిమిత ఆర్థిక వనరులకు వీలైనంత గరిష్ఠ ఉపయోగము మరియు సున్నితమైన సమాచారము యొక్క గోపనీయతను కాపాడటం వంటి ప్రజా ప్రయోజనముల విషయంలో వాస్తవముగా ఆచరణలో సమాచార వెల్లడి వలన ఆ ప్రయోజనాలకు విరుద్ధంగా మారే అవకాశము ఉన్నందుననూ;

ఆదర్శ ప్రజాస్వామ్యము యొక్క ప్రాముఖ్యతను పరిరక్షిస్తునే ఈ పరస్పర వైరుధ్యాలను తొలగించవలసిన అవసరం ఉన్నందునను;

ప్రస్తుతం, పౌరులు కోరిన నిర్దిష్ట సమాచారమును వెంటనే అందజేయుటకు ఏర్పాటు చేయవలసి ఉన్నందుననూ;

భారత గణరాజ్యపు యాభై ఆరవ సంవత్సరములో, పార్లమెంటు ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

---

* మరియు రాజ్య సమాచార కమీషన్లకు ఏర్పాటు చేయుటకు